గురజాడ వీధి

– నండూరి సరోజాదేవి



# మరో కోణం

ఆరోజు మధ్యాహ్నం భోజనం చేస్తూ...డైనింగ్ టేబుల్ దగ్గర కూతురితో సంభాషణకు ఉపక్రమించారు  ధనుంజయగారు.

అమ్మా!వసుధా! "నీకు ఒకమంచి బహుమతి ఇవ్వాలనుకుంటున్నాను. అయితే! అదేమిటో నువ్వు ఊహించిచెప్పాలి?" కూతుర్ని నవ్వుతూ చూసి అడిగారాయన.

"అబ్బా! నేను ఊహించలేను కానీ, సస్పెన్స్ లేకుండా అదేదో వెంటనే మీరే చెప్పెయండి నాన్నగారు? గారాబంగా  అంది వసుధ.

"అవును! వెంటనే చెప్పండి?" భార్య వేదవతి కూడా అలా అడగడంతో...

"ఓ.కె, ఓ.కె! చెప్పేస్తున్నాను...నా బంగారు బొమ్మకి మరొక బంగారంలాంటి మొగుడ్ని ఎతికి తెచ్చాను!" అంటూ ఆనందాతిరేకంతో తనప్లేటు లోని స్వీట్ తీసి కూతురి నోటికి అందించారు ఆయన.

"ఓహ్! అంతేనా?" అంటూ తేల్చేసింది వసుధ.

"ఏంటమ్మా! ఒక్కసారిగా అలా అనేసావు? నేను చెప్పింది నీకు నచ్చలేదా?" ఆదుర్దాతో అడిగారు ధనుంజయగారు.

"అది తర్వాత కానీ...ముందు ఆ అబ్బాయి వివరాలు ఏమిటో చెప్పండీ? ఆతృతగా అడిగింది వేదవతి.

"వివరాలకేముంది? మన స్టేటస్‌కి తగినవాడు. అమ్మాయికి ఈడు–జోడు!"

"అబ్బా! సరిగ్గా వివరించి చెప్పరాదూ?"వేదవతి విసుక్కుంది.

"అదేనోయ్! ఆ అబ్బాయి నా పార్ట్నర్ వాసుదేవ రావుకి మేనల్లుడు అవుతాడు. టాటా కంపెనీలో కంప్యూటర్ ఇన్‌చార్జిగా వుంటాడుట! మంచి బిజినెస్‌మైండ్ కలవాడు– వాళ్ల నాన్నగారు గడించిందే ఎంతో వుంది...కానీ! తను చదివిన చదువుకి సార్థకత వుండాలనీ, ఏదేదో సాధించాలనే జిజ్ఞాసతో రాత్రిం–బగళ్లు కష్టపడుతూ వుంటాడు. ఇంత మంచి సంబంధం ఎవరికి దొరుకుతుంది చెప్పు? నామీద వున్న గౌరవం కొద్దీ–మన సంబంధం వదులుకోవడం ఇష్టంలేక ఆయనే చెప్పాడిది!".

వేదా!"నాకు అయితే ఈ సంబంధం అన్ని విధాలా నచ్చింది. మనం ఇక పెళ్లిచూపులు ఏర్పాటుచేసి ఖాయం చేసుకోవడం ఒక్కటే మిగిలింది".

ఏమ్మా!"సంబంధం ఎంతో బాగుంది కదూ? ఇక్కడ భోగ–భాగ్యాలు అనుభవిస్తున్న నువ్వు–ఏ కష్టం లేకుండా  మళ్లీ అవన్నీ దొరికే ఇంట్లోనే పడబోతున్నావు. మాకు ఇంతకు మించి ఆనందం ఏముంటుంది చెప్పు?" అంటూ వసుధ తల ప్రేమగా నిమిరాడా తండ్రి.

"మరి అత్తయ్య రాసిన ఉత్తరం మాటేమిటి నాన్నగారూ?"

కూతురి ప్రశ్నకి ఒక్కసారి తత్తరపడి..."ఆ ఉత్తరం సంగతి నీకెలాతెలిసిందమ్మా?"అనడిగారాయన.

"నేనే చూపించాను. అయినా!అది అమ్మాయి చదవడంలో తప్పేంటి?" వేదవతి నవ్వుతూ అడిగింది.

"చాల్లే!నీ అతితెలివి, నువ్వూనూ?"అంటూ భార్యని ఒకసారి మందలించి...

చూడమ్మా వసూ!"నీ మేనత్తగా దానికి నిన్ను కోడలిగా చేసుకోవాలనే ఆశవుంటే వుండచ్చు. కాని! నీ సుఖ– సంతోషాలు ఆలోచించకుండా నేను ఏ సంబంధంపడితే ఆ సంబంధం ఒప్పుకుంటా

నమకున్నావా? నేను నీ తండ్రినిరా! కూతురివైపు గర్వంగా చూస్తూ చెప్పారు ధనుంజయగారు.

కాని!వసుధ ఏమాట్లాడకుండా తలదించుకుని భోజనం చేయసాగింది!

ఏమ్మా!"మరి నువ్వేమంటావూ?" కూతురివైపు సంశయంగా చూస్తూ అడిగారాయన.

నాన్నగారూ!మీరు నాకు పెళ్ళి చెయ్యాలనే నిశ్చయానికొచ్చారు కాబట్టీ...మనం ఒక ఫ్రెండ్సులాగా వుంటాం కనుక నా మనస్సులో వున్నమాట మీకు చెప్పాలనుకుంటున్నాను?".

"అదేమిటో నిర్భయంగా చెప్పు?" అంటూ కూతుర్ని ప్రోత్సాహించారాయన

నాన్నగారు!మీరు చెప్పినట్టు నేను చిన్నప్పటి నుండీ సిరి–సంపదలతో సుఖంగా పెరిగినందువల్ల...అది అంటే నాకు మక్కువ ఎక్కువే! కాని! వివాహ విషయాల్లో...నాకు కొన్ని అభిప్రాయాలున్నాయి".

ధనుంజయగారు నిశితంగా వసుధ మాటలు వినసాగారు.

"ఈ లోకంతీరు కొంత అయినా నేను అర్థం చేసుకున్నాననే అనుకుంటున్నాను! మా కాలేజి స్టూడెంట్స్ మధ్య నా స్నేహితుల కుటుంబాల్లో పెళ్ళికి సంబంధించిన విషయాలు, సమస్యలు చర్చకి వస్తూనే వుంటాయి! నాకు పెళ్ళి చేసుకునే పరిస్థితి వస్తే కనుక విషయాలోచన చేసికాని... ఒక నిర్ణయానికి రాకూడదనేది నేను నిర్దేశంగా పెట్టుకున్నాను".

నాన్నగారూ!"మీరు తెచ్చిన ఈ సంబంధం నాకు అన్నివిధాలా నచ్చితేనే నేను అంగీకరించగలను" అంటూ వసుధ తను చెప్పదల్చుకున్నది ధైర్యంగా చెప్పేసింది.

ధనుంజయగారు ఎందుకో క్షణంపాటు కూతురివైపు దృష్టిసారించారు!

"ఏమిటి ఆలోచనలోపడ్డారు?"వేదవతి నవ్వుతూ భర్తని అడిగింది.

అమ్మా వసుధా!నీ ఉద్దేశం ఏమిటో నాకు సరిగ్గా బోధపడలేదు అనుకో? కాని నువ్వు అతనితో మాట్లాడే ఏర్పాటు చేస్తాం. మీరిద్దరూ బయటకి వెళ్ళి స్వేచ్ఛగా మనస్సు విప్పి మాట్లాడుకోండి.


అతను రేపు మద్రాస్ నుండి వస్తాడు. నువ్వు ఆ అబ్బాయి విషయాల్లో అన్ని డౌట్సు క్లియర్ చేసుకో!నీకు మనస్ఫూర్తిగా నచ్చితేనే ఈ సంబంధం ఓ.కే చేస్తాను."

"ఏమిటండీ! మీరు చెప్పేది? పెళ్ళి కుదరకుండా ఆ అబ్బాయితో తిరగడానికి మీరు ఆలా అంగీకరించడమేనా?" వేదవతి భర్తని మందలించింది.

వేదా!"నీకేం తెలియదు...నువ్వు ఊరుకో. మన అమ్మాయి మీద నాకు పూర్తి నమ్మకముంది" అంటూనే...

వసుధా!"ఇదే కాదు మరొక సంబంధం కూడా రెడిగా వుంది. టెక్నికల్గా అతను చాలా తెలివైనవాడే! నా సలహామీదే అతను సొంతంగా బిజినెస్ ప్రారంభించాడు. చాలా ఇంటిలిజింట్. అతనంటే నాకెంతో అభిమానం! ఆ అబ్బాయి పేరు గౌరీశంకర్. ఈ రెండు సంబంధాల్లో నీకేది నచ్చినా నాకు సంతోషమే! ఇతను అయితే ఊళ్లోనే వుంటాడు. ముందుగా గౌరీశంకర్కే ఫోన్ చేసి చూస్తాను."

నాన్నగారు! "నా అభిప్రాయానికి విలువిచ్చి నామీద నమ్మకంతో ఫ్రీడమ్ ఇస్తున్నందుకు చాలా థాంక్స్" అంటూ తండ్రిని అభిమానంగా చూసి వసుధ కంచం ముందు నుంచి లేచింది.




* * *

వసుధ పోస్టుగ్రాడ్యుయేషన్లో ఎమ్.ఏ సైకాలజీ చేస్తోంది! ఆమె చక్కటి సౌందర్యరాశి. ఆమె కనుకొనలతో చూసి"ఊ!" అంటే చాలు వివాహం చేసుకోవడానికి ఆమె పాదాల చెంత వాలిపోయే వాళ్లు ఎంతో మంది సిద్ధంగా వున్నారు!

కాని వసుధ ఆ తరహా మనిషే కాదు!

* * *

తండ్రి చెప్పిన విషయాలు ఆలోచిస్తోంది వసుధ.

అంతలో గదిలో వున్న ఫోన్ మోత వినబడడంతో లేచి దాన్ని చేతిలోకి తీసుకుని "హల్లో ఎవరూ?" అనడిగింది.

"హల్లో! మీరు వసుధగారేనా?"

"ఎస్!నేను వసుధనే!"

"వెరీగ్లాడ్! మిస్ వసుధా!" అయాం గౌరీశంకర్. మీ ఫాదర్ మీ గురించి ఇప్పుడే ఫోన్ చేసి...మీరు నన్ను పర్సనల్గా కలవాలనుకుంటున్న విషయాన్ని చెప్పారు. అది విని నేను చాలా సర్ప్రైజింగ్ ఫీల్ అయ్యాను. చదువుకున్న వాళ్లు ఇలా సోషల్గానే వుండాలి! ఈ రోజు ఈవెనింగ్ సరిగ్గా 6గంటలకి మీ ముందుంటాను. ఇద్దరం కలిసి బయటికి ఎక్కడికైనా వెడదాం. ఓ.కే?

నేనెవరో మీకు ఈపాటికి అర్థమయ్యిందనే అనుకుంటాను? మనం ఒకరికి ఒకరం నచ్చితే...భార్యా, భర్తలం అవుతాము! మరింక ఫోను పెట్టెస్తున్నాను? నేను ప్రస్తుతం చాల బిజీ షెడ్యూలులో వున్నాను. ఈవెనింగ్ కలిసాకే ఇక మిగిలిన విషయాలు. బై!"

తనకి అసలు మాట్లాడే అవకాశమే ఇవ్వకుండా... అతను చెప్పదల్చుకున్నది చెప్పేసి–ఫోను పెట్టేసిన గౌరీశంకర్ మనస్తత్వానికి వసుధ చాల ఆశ్చర్యపడింది!

కాని!అతనిలా ఫోన్ చేసిచెప్పినందుకు...మర్యాదస్తుడుగానే భావించింది. "ఎలాగూ సాయంత్రం కలుస్తాంకదా? వివరంగా అతని గురించి అన్ని తెలుసుకోవాలి?" అనుకుంటూ ఆమె పక్కనున్న టేప్రికార్డర్ ఆన్ చేసింది.

* * *

ఎంతో క్రమశిక్షణ పాటించే వసుధ ఆ సాయంత్రం 5.30 గంటలు అయ్యేటప్పటికి రెడీ అయిపోయింది.

ఆ అబ్బాయి ఇంటికి వస్తున్నాడని తెలిసిన వేదవతి పనివాళ్లతో టిఫిన్స్ తయారుచేయించే పనిలో పడిపోయింది.

వసుధ మాటిమాటికి చేతి గడియారం చూసుకోసాగింది. 7.30 గంటలు కూడా దాటిపోయింది. బయట చిమ్మచీకటిగా వుంది. ఎదురుచూసి ఎదురుచూసి వసుధలో విసుగు కలగసాగింది.

మధ్యలో ధనుంజయగారు ఒకసారి ఇంటికి ఫోన్చేసి...గౌరీశంకర్ వచ్చాడేమో అని కనుక్కున్నారు.

నెమ్మదిగా రాత్రి 9గంటలు అయిపోయింది. ఇంక అతను రాడని నిర్ధారించుకున్న వసుధ డ్రెస్ మార్చేసుకుని...నైటీ వేసేసుకుంది.

* * *

ఆ మర్నాడు ఉదయం గౌరీశంకర్ నుండి ఫోన్ వచ్చింది.

వసుధగారూ!"వెరీసారీ! నిన్న రావాలని ఎంతగానో ప్రయత్నించాను. చెప్పాను కదా? చాలా బిజీవర్క్లో వున్నాననీ. ..అందుకే రాలేకపోయాను. ఈరోజు సాయంత్రం తప్పకుండా వస్తాను.

## నానా కబుర్లు



నానా పటేకల్ భలే సింపుల్‌గా వుండటమే కాదు ఇంకా సింపుల్‌గా పేరు కొట్టేస్తాడు. ఇతగాడి ఇంట్లో చాపా దిండూ వో ట్రంకుపెట్టి తప్ప ఏమీ లేవట. కూర్చోడానికి నేలే గతి! డబ్బు ట్రంకు పెట్టెలో దాస్తాడట. ఇంటికి గెస్ట్ లొస్తే కింద కెళ్ళి ఛాయ్ తాగిరావడం లాంటి ఫ్యామ్లీ సెంటిమెంట్ చూపిస్తూ వుంటాడట. ఈ మధ్య దశ తిరిగిన తర్వాత పాత జీప్‌ని వదిలేసి ఎంచక్కా ఎస్టీమ్ కారు కొన్నాడు! వేనెప్పుడూ వొక్కటే. డబ్బు వల్ల మనిషి అహం పెరగకూడదు. ఎంతోచిన్న స్థాయినుంచి జీవితం ప్రారంభించాను. ఆ బాధలన్నీ నాకు తెలుసు అంటాడట ఫ్రెండ్స్‌తో! ఈ మధ్య ఎవరూ ఆయనింటి కెళ్ళినట్టు లేరు అంటున్నారు నానా అంటే పడని వాళ్ళు!

ష్యూర్!మీకేం కోపంరాలేదు కదా? ఈ బిజినెస్ స్టాటిస్టిక్సులో పడితే మా జీవితాలు అంతే! అంటూ చిన్నగా నవ్వి...సాయంత్రం కలుద్దాం!" అంటూ హడావుడిగా ఫోన్ పెట్టేసాడతను.

అతనితో లైఫ్‌ని ఎలా ఊహించుకోవాలో వసుధకి అర్థంకాలేదు!.

ఈరోజు కూడా రెడీ అయిపోయి తండ్రితో కబుర్లు చెప్తూ హాల్లో కూర్చుంది వసుధ.

కాని! గౌరీశంకర్ నిన్నటిలాగానే చేసాడు. ఎంత ఎదురుచూసినా అతను రాలేదు.

దాంతో ధనుంజయగారికి కూడా కాస్త కోపం వచ్చింది. వెంటనే ఆయన అతని ఆఫీసుకి ఫోన్ చేసారు. గౌరీశంకర్ అర్జెంట్‌గా బొంబాయి వెళ్ళిపోయాడని తెలిసింది.

వసుధా!"అతను ఊరు వెళ్లాడటమ్మా! వచ్చాక నేను ప్రత్యేకించి వెళ్లికలుస్తానులే!" విసుగ్గా చెప్పారాయన.

"పోనీలేండి నాన్నగారూ! అతని మాటలు వింటుంటే పూర్తి బిజినెస్‌మైండ్‌లాగా అనిపించాడు! దానికి మనం మాత్రం ఏంచేయగలం?"

వసుధా!"నీకు ముందు చెప్పిన అబ్బాయి నిన్ననే మద్రాస్ నుండి వచ్చేసాడట. ఈలోగా పోనీ...అతన్ని కలుద్దువుగానిలే!" అంటూ అప్పటికప్పుడు అతనికి ఫోన్ చేసి చెప్పారాయన.

అమ్మా!"అతను రేపు మార్నింగ్ వస్తానన్నాడు. మీరిద్దరూ ఏ హోటల్‌కైనా లంచ్‌కి వెళ్లండి!" అంటూ ధనుంజయగారు లేచి బెడ్‌రూంలోకి వెళ్లిపోయారు.

తను ఎంతో అభిమానించే ఆ గౌరీశంకర్ రెండుసార్లు అలా చేసేటప్పటికి ఆయనికి చాలా చిన్నతనంగా అనిపించింది. లైఫ్‌ని నిర్ణయించే మేరేజ్ విషయం పట్లకూడా అతడు ఏ మాత్రం శ్రద్ధ, ఉత్సాహం కనపర్చకపోవడం ఆయనకి చాలా వింతగా అనిపించింది!.

* * *

తండ్రికి చెప్పినట్టు మరునాడు ఉదయం వసుధ, రెడీ అయ్యి మేడదిగి వచ్చేటప్పటికి ఇంట్లో అందరూ ఒకటే హడావుడి పడిపోతూ కనిపించారు!

వేదవతి ముందు కూతుర్ని తీసుకుని తిన్నగా హాల్లోకి వెళ్లిపోయి...అశోక్‌గారూ !"మా అమ్మాయి వసుధ" అంటూ పరిచయం చేసింది.

అక్కడ సోఫాలో కూర్చుని ధనుంజయగారితో మాట్లాడుతున్న ఆ యువకుడు వెంటనే లేచినిలబడి...వెరిగ్లాడ్ టు సీయూ! అంటూ చేయి చాచి ఆమెకి షేక్‌హ్యాండ్ ఇవ్వబోయాడు.

కాని!వసుధ రెండు చేతులూ జోడించి గౌరవప్రదంగా నమస్కారం చేసింది!.

ఆమె మనస్తత్వం అర్థమైన అశోక్ "ఓ!" అంటూ వెంటనే నవ్వేసి, తనూ చేతులు జోడించి నమస్కరించి..." మిమ్మల్ని కలవడం నాకు చాలా ఆనందంగా వుంది! రియల్లీ వేరీ హాపీ! మీరూ అలా కూర్చోండి" అంటూ అతను తిరిగి కూర్చున్నాడు.

మిస్టర్ అశోక్! "ఈరోజు మీకు ఫ్రీడమ్ డే! మీకు వైస్రాయ్ హోటల్‌లో లంచ్ రిజర్వు చేయించాను. హాయిగా తిరగి రండి!" అతని భుజం తడుతూ ధనుంజయగారు అనగానే...

"అయితే! ఇంక ఆలస్యందేనికి? బయటికి వెళ్లపోదాం. లెట్స్‌గో!" అంటూ వసుధని చూసి ముందుకు నడిచాడు అశోక్.

అతడిని అనుసరించింది వసుధ!

వాళ్లెక్కిన సియలో కారు తిన్నగా వెళ్లి హోటల్ వైస్రాయ్ ముందు ఆగింది!

ఇద్దరూ లోపలికి వెళ్లి—తమకి రిజర్వ్ చేసివుంచిన కార్నర్ ఛైర్సులో కూర్చోగానే...

అంతలో ఎక్కడినుండో ఊడిపడింది ఒక వయ్యారి భామ!

హల్లో అశోక్!"హౌ ఆర్యూ? ఏమిటి ఈ మధ్య అసలు కనిపించడమే మానేసావ్? మద్రాసుకి పూర్తిగా అతుక్కుపోయి నన్ను మర్చిపోయావా?" అంటూ పరవశంగా అతని చేయి రాస్తూ అడిగిందామె.

"సుష్మా నువ్వేనా? ఎన్నాళ్లయ్యింది—ఎన్నాళ్లయ్యింది నిన్ను చూసి? ఈరోజు చాలా 'లక్కీడే' అన్నమాట? ఊహించని విధంగా కనిపించావు?" అంటూ అశోక్ అక్కడ వసుధ వుందన్న విషయాన్నే మర్చిపోయి...ఆమెతో కబుర్లలోపడిపోయాడు.

రెండుసార్లు స్టీవర్డు వచ్చినా కూడా—అతను పట్టించుకునే పరిస్థితిలో లేడు!

ఇంక ఆ వాతావరణంలో కూర్చోలేనట్టు...వసుధ చొరవచేసి అశోక్ భుజం చేత్తో కుదిపి "అశోక్‌గారూ! మనం మరొకసారి కలుద్దాం. నేళ్తున్నాను." అంటూ మనీపర్సు చేతిలోకి తీసుకుని లేచి నిలబడింది.

"ఓ వసుధా! వెరివెరీసారీ— నా ఫ్రెండ్ భార్య కనిపించేటప్పటికి ఎప్పటెప్పటి కబుర్లో గుర్తుకు వచ్చేసాయి! రియల్లీ వెరీసారీ...కూర్చో, కూర్చో!" అంటూ...

సుష్మా!" ఈమె నాకాబోయే భార్య. పేరు వసుధ." అని పరిచయం చేసాడు.

"ఓ!వాటే సర్‌ప్రైజ్? అశోక్! చాలా అందమైన అమ్మాయినే సెలక్షన్ చేసుకున్నావు? యూ ఆర్ లక్కీ" అంటూ వసుధని మురిపెంగా చూసింది సుష్మా.

అశోక్‌గారూ! మీరు ఒక చిన్నపొరపాటు మాట్లాడారు. నేనింకా మీ కాబోయే భార్యనుకాను. మన పెళ్ళి ఇంకా నిశ్చయం కాలేదూ అన్న విషయాన్ని మీరు మర్చిపోయినట్టున్నారు?" రాని నవ్వు పెదవుల మీదికి తెచ్చుకుని... వసుధ నిర్మొహమాటంగా చెప్పేసింది.

"ఓ! మీరు సెంటిమెంటల్ తరహా మనిషికదూ? నేను మాట్లాడిన దానికి తప్పుగా అనుకోకండి!" అంటూ అశోక్ అపాలజీ చెప్పాడు.

ముగ్గురూ కూడా అక్కడే లంచ్ తీసుకున్నారు!.

ఆ కాస్సేపు వసుధ ముళ్లమీద వున్నట్టే గడిపింది!.

ఈలోగా మరెవరో తెలుసున్న వాళ్లు కనిపించేటప్పటికి...అశోక్!"మళ్లి కలుద్దాం. బై వసుధ!" అంటూ ఆ సుష్మా మళ్లి అటు పరిగెత్తింది.

వసుధ"బ్రతుకు జీవుడా!"అనుకుంటూ అశోక్‌తో బయటపడింది.

అశోక్ కారుడోర్ పూర్తిగా తెరవగానే...సరిగ్గా అప్పడే ఒక కుర్రాడు సైకిల్‌మీద స్పీడ్‌గా వస్తూ ఆ డోర్‌ని కొట్టేసి కింద పడిపోయాడు.

అది చూసిన అశోక్ ఆగ్రహాన్ని ఆపుకోలేక...ఆ కుర్రాడి చొక్కా పట్టుకుని లేవదీసి ఆ చెంపా—ఈ చెంపా వాయించి మరీ వదిలిపెట్టాడు.

అశోక్!"ఏమిటి మీరు చేసినపని?" ఆదుర్దాగా అడిగింది వసుధ.

"లేకపోతే ఏమిటీ! తినడానికి తిండి, నీడ లేని ఈ బ్రూట్‌కి నాకారుకి డేష్ ఇవ్వడానికి ఎన్నిగుండెలు? అసలు కారు వేల్యూ వాడికేమైనా తెలుసంటారా? వాడి నెత్తిమీది కళ్లు కిందకి దించాలంటే...అలా ఎటాక్ చేయాల్సిందే! అప్పడే